


# గుడ్‌నైట్

◆ బొడ్డేపల్లి నారాయణమూర్తి ◆

**కిటికీలోంచి ఎదురుగా వున్న ఫ్లాట్ పోర్టికోలో నిలబడి వున్న ఓ కుందనపు బొమ్మలాంటి ఆమెను చూసి "ఎవర్రా ఆ దబ్బపండు" అని కుమార్ తన స్నేహితుడు రాజేష్‌ని అడిగాడు.**

శ్రవంతి ఆమె హజ్బెండ్ ఓ డాక్టరు. అమెరికా ఛాన్స్ వస్తే ఆరేళ్ల క్రితం వెళ్లారు. రెండేళ్ళ పాపతో శ్రవంతి ఒక్కర్తే వుంటోంది. అమెరికా నుండి అతను వచ్చి తీసుకొని వెళ్లడానికి యింకా రెన్నెళ్ళ యినా పట్టొచ్చట" వివరాలు చెప్పాడు రాజేష్.

"అంటే? ఆరేళ్లనుండి పడక సుఖాన్ని దూరంగా.... నాయనా గోపాలకృష్ణా ఈ పాటికి లైన్లో పెట్టేసే వుంటావు" కుమార్.

పేరు రాజేష్ అయినా— నిజంగా గోపాలకృష్ణుడే అంటే దేవుడని కాదు — తను మనసుపడితే ఆ ఆడదాన్ని ఎలాగో ఓలాగ లైన్లో పెట్టేయగల సమర్థుడు. రాజేష్ మెడికల్ రిప్రజంటేటివ్. అందంగా వుంటాడు. నీట్‌గా తయారవుతాడు. ఎవ్వరితోనైనా చొరవగా వుంటాడు. యింట్లో పెళ్లిచేసుకోమని పెద్దలు అంటుంటే అప్పుడేం తొందరొచ్చింది అని తప్పించుకుంటున్నాడు. నిజమే రాజేష్‌కేం తొందర. పై రుములుకేం లోటులేదు. అటువంటప్పుడు పెళ్లికేం తొందర?

సొంతవూరు శ్రీకాకుళం విడిచిపెట్టి వైజాగ్ ట్రాన్సఫర్ వేయించుకొని ఓ రూమ్ తీసుకొని సెటిలయ్యాడు. రామకృష్ణా బీచ్ — వుడా పార్కు రాత్రి తొమ్మిది దాటే వరకూ తిరిగి — భర్తలవల్ల సుఖం లేని అంటీలనో — కోర్కెలతో రేగిపోయే అమ్మాయిల్ని లైన్లో పెట్టి — ఆ రాత్రి మధురరాత్రి చేసుకుంటాడు.

అటువంటి రాజేష్‌కు శ్రవంతి మీద మనసు పడింది. అమెరికా వెళ్ళేముందు శ్రవంతి భర్త రాజేష్ దగ్గరికి వచ్చి "నాకు కానీ — శ్రవంతికి కానీ వెనుకా ముందూ ఎవ్వరూ లేరు — న్యూయార్క్ వెళ్లి జాబ్‌లో సెటిల్ అయ్యాక వీసా ఎరేంజ్ చేసుకొని వచ్చి శ్రవంతిని పాపను తీసుకొని వెళ్తాను. ఓ ఆర్నెళ్ల యినా పట్టొచ్చు. మీరు ఎదురుగా వున్నారుకదా. అప్పుడప్పుడు తనకి సహాయంగా వుంటారని ....' అని చెప్పి వెళ్లాడు.

ఎంతో నమ్మకంతో చూస్తుండండీ అని చెప్పి వెళ్తే బుద్ధి ఎటుపోతుంది— శ్రవంతిని ఇంకోలా చూడటం మొదలుపెట్టాడు రాజేష్.

ఇదిగో — రాజేష్ సంగతి తెలిసే కుమార్ అలా అడిగాడు.

"లేదురా" పెదవి విరిచాడు రాజేష్.

"లేదా! యింకా నువ్వు శ్రవంతిని లైన్లో పెట్ట లేదా!? నువ్వు అలా చెప్తే నన్ను నమ్మమని అంటావా?" కుమార్.

"నిజంరా! నీతో అబద్దం చెప్తానా?"

"నీకా శ్రవంతితో పరిచయమే లేదా? ఎలాగోలా మాటకలపలేకపోయావా" కుమార్.

"పరిచయం లేకేం. ఆమె హజ్బెండ్ అమెరికా వెళ్లినప్పట్నించీ మూడ్రోజులుకోసారి నేనే కూరగాయలు తెస్తుంటాను. ఆరోజు టిఫెన్ చేసి — కాఫీ త్రాగందే శ్రవంతి వూరుకోదు" రాజేష్.

"మంచినీళ్ళు అడిగే మంచాలు వరకూ పోగల సమర్థుడివి. అటువంటి నువ్వు— టిఫెన్ తిని — కాఫీలు త్రాగి ఎలారా విడిచిపెట్టేశావ్!?" రాజేష్ గురించి పూర్తిగా తెలిసిన కుమార్‌లో ఆశ్చర్యం.

"ఈ. ఆర్నెళ్లలో శ్రవంతి మాటల్లో మరో అర్థం కానీ — చూపుల్లో యింకో భావంకానీ వెదకలేకపోయానురా నేను తొందర పడితే చెంపఛెళ్ళుమంటుందేమోనని భయంగా వుంది. ఎంత ఆలోచించినా శ్రవంతి అర్థం కావట్లేదురా" రాజేష్ బాధను వ్యక్తపరిచాడు.

"ఒరే కన్నా! అందరు ఆడవాళ్లూ అర్థం కావాలని రూలేం లేదుకదా! కొందరు అర్థం అవుతారు— ఇంకొందరు అర్థమయ్యీ అర్థం కానట్టు వుంటారు. మరికొందరు — అదే శ్రవంతిలాంటి వాళ్లు అర్థం కానే కారు. అర్థం కానంత మాత్రాన అలాంటి వారు కాదు అని అనుకుంటుంవా? మగవాళ్లనైనా —

● ● ●

**శ్రవంతిని ఇంకోలా చూడటం మొదలు పెట్టాడు రాజేష్.**

● ● ●



ఆడవాళ్లకైనా కొన్ని బలహీనపు క్షణాలు వుంటాయి ఆ క్షణాలు — శ్రవంతిలో ఏ క్షణం వస్తుందో ఎదురు చూడు. ఆ క్షణంలో రంగప్రవేశం చెయ్యి — కార్యం సిద్ధిస్తుంది. అయినా నీకు నేను యింతగా చెప్పాలా. విష్ యు ఆల్ ది సక్సెస్ వస్తాను'' ఉపదేశం ఆశీర్వచనం రెండూ ఏక కాలంలో అనేసి వెళ్లిపోయాడు కుమార్.

★ ★ ★ ★

రాత్రి పదిన్నర గంటలయ్యింది.

శ్రవంతి డబుల్ కాట్ మీద నిద్రరాక విరహపు వేదనలతో దొర్లుతోంది. పాప వుయ్యాలలో పడుకొని వుంది.

కాలింగ్ బెల్ మ్రోగడంతో లేచి వెళ్లి తలుపు తీసింది. ఎదురుగా రాజేష్.

''ఏం? రాజేష్. ఈ టైంలో వచ్చావు?'' అంది.

''చాలా దాహంగా వుంటేనూ. ఐస్ వాటర్ త్రాగుదామని'' అన్నాడు.

"ఆ దాహమా — యింకే దాహమా?" శ్రవంతి అలా అనేసర్కి రాజేష్ వుక్కిరి బిక్కిరి అయిపోయాడు. యింత వేగంగా శ్రవంతి అర్థం చేసుకుంటుందని తను అనుకోలేదు. కుమార్ చెప్పింది నిజం! ఆడదాని బలహీనపు క్షణాలు అంటే ఇదేనేమో. పక్క మీదకు వెళ్లేటప్పుడు రోజు పక్కమీద వుండవలసిన వాడు లేకపోతే — ఏ ఆడదానికి మాత్రం గత తలపులు మదిలోకి రావు — ఆక్షణాన కోర్కెలు సహజంగానే పుట్టుకొస్తాయి — ఆ క్షణంలోనే రాజేష్ రావడం వల్లేమో ఆ రాకలోని అర్థం గ్రహించి శ్రవంతి అలా అంది. యింట్లో అడుగు పెట్టేశాడు. తలుపులు గడియ పెట్టడం కూడా జరిగాయి. వెను వెంటనే శ్రవంతిని దగ్గరగా లాక్కొని బిగి కౌగిలిలో బంధించేశాడు.

శ్రవంతి నరాల్లో విద్యుత్ ప్రవహిస్తోంది. ఆర్నెళ్ల గేప్ తర్వాత మగాడి స్పర్శ. తనూ రాజేష్‌ని బంధించేసింది. శ్రవంతి పెదవుల్ని— అందుకున్నాడు. పంటిగాట్లు శ్రవంతి పెదవులు మీద గుర్తులుగా పడ్డాయి ''ఏయ్ రాజేష్ ఎంటా చొరవ?'' శ్రవంతి అంది.

''ఈ క్షణాలు గురించి ఆర్నెళ్లు ఆగాను. అందకుండా పోతావేమో అనుకున్న నీ అందాలు అందాక — యింకా చొరవ తీసుకోకపోతే — నా మగతనం మీద నాకే నమ్మకం పోదూ'' రాజేష్.

"నీ మగతనం అంతా హాల్లోనే చూపించేట్టున్నావ్. బెడ్ రూమ్ వరకూ దామకో'' విలిపిగా అంది శ్రవంతి.

ఇద్దరూ బెడ్ రూమ్‌కి నడిచారు. గ్రీన్ కలర్ బెడ్‌లైట్ తన కాంతుల్ని ఆ గదిలో వెదజల్లుతోంది. ఒక పాపకు తల్లి అయినా శ్రవంతి ఒంటి బిగువు తగ్గలేదని పలుచని నైటీలో దాక్కున్న అందాలు చెపుతున్నాయి. శ్రవంతిని ఆబగా మరోసారి కౌగిలించుకున్నాడు. శ్రవంతి వేళ్ళు రాజేష్ వుంగరాల జుత్తులోకి పోనిచ్చింది. అలాగే యిద్దరూ బెడ్ మీద వాలిపోయారు. నేనెందుకు అడ్డం అని అనకుందేమో నైటీ దిగువన కుప్పలా కూలిపోయింది.

అసలే దబ్బపండు ఛాయ— దానికి తోడు గ్రీన్ కలర్ లైటింగ్. ఒహ్ ఆ వంటి ఛాయను వాత్సాయనుడు కూడా వర్ణించలేడేమో. అందాలు ఆ వంటి వన్నెకు ఎస్సెట్టా — ఆ వన్నె అందాలుకి ఎస్సెట్టా తేల్చి చెప్పడం కష్టమేమరి.

**ఆడ రుచి ముందెన్నడూ తెలియని వాడిలా రాజేష్ రెచ్చిపోతున్నాడు.**

శ్రవంతి అందాల్ని రాజేష్ శృజిస్తుంటే— వూ! అబ్బ అన్న ఘూాల్గుల ప్రతి స్పందనలతో శ్రవంతి గగ్గోలు పెడ్తుంది. ఆడరుచి ముందెన్నడూ తెలియని వాడిలా రాజేష్ రెచ్చిపోతున్నాడు. ఆర్నెళ్ళుగా పడక సుఖం ఎరుగని శ్రవంతిలో తొందర. రాజేష్‌ని బంధించేసింది. అర్థం చేసుకున్న రాజేష్ స్వర్గపు టంచులు వైపు పరుగుతీశాడు.

యిద్దరిలో అలసట. ఆ అలసటలో ఎంతో తృప్తి రాజేష్ నుదిటి మీద ఓ ముద్దు పెట్టింది శ్రవంతి. ఆ ముద్దు చాలదూ — మగాడి మగతానినికే బహూమానం కాదూ.

తలుపులు దబదబా మంటే త్ళుళ్లిపడి లేచాడు రాజేష్. చుట్టూ చూశాడు. తను తన రూమ్‌లో తన మంచం మీదనే వున్నాడు. కల — యింతసేపూ కలలో తను శ్రవంతితో...

నిజం అనుకున్నది కల అని తేలిపోవడంతో రాజేష్‌లో ఏదో తెలియని బాధ వెళ్ళి తలుపు తీశాడు. ఎదురుగా పనిమనిషి.

అది రూమ్‌లోకి వస్తూనే "ఏంటీ బాబూ — రాత్రి రెండో ఆట సినిమాకు గానీ ఎల్లారా ఏంటి? యింత పొద్దు వరకూ నిద్రోయారు" అంటూనే రూమ్ తుడవడం ప్రారంభించింది.

కిటికీలోంచి చూశాడు. అప్పటికే శ్రవంతి స్నానం అయినట్టుంది. తడిచీర ఆరేస్తోంది.

రాత్రి కల — ఈ రాత్రికి నిజం చెయ్యాలి అనుకున్నాడు రాజేష్.

★ ★ ★ ★

రాత్రి పదిన్నరయ్యింది.

కాలింగ్ బెల్ నొక్కాడు రాజేష్. కొద్దిసేపటికే తలుపు తెరచుకుంది. ఎదురుగా పలుచని నైటీతో — ముంగురులు చెదరిన మోముతో శ్రవంతి.

"ఏం? రాజేష్. ఈ టైంలో వచ్చావు?" అని అడిగింది శ్రవంతి.

"దాహంగా వుంటేనూ. ఐస్ వాటర్‌కై వచ్చాను" హింట్ అందించాను అనుకున్నాడు రాజేష్. రాజేష్ యింట్లోపటికి అడుగు పెట్టబోతుంటే "అక్కడే వుండు రాజేష్. తీసుకొచ్చి యిస్తాను" అని శ్రవంతి లోపటికి వెళ్లి ఫ్రిజ్‌లోంచి వాటర్ బాటిల్ తీసి రాజేష్‌కి యిచ్చింది.

"ఈ బాటిల్ నీ రూమ్‌కి తీసుకెళ్ళు. ఖాళీ సీసా రేపు ఉదయం యిద్దువు" శ్రవంతి చెప్పడంతో ఆ బాటిల్‌తో రాజేష్ వెనుతిరిగి వెళ్తుంటే—

"చూడు రాజేష్. నీవు నాకు అన్నలాంటివాడివని లోకానికేం తెలుసు. వీలైనంత వరకూ తప్పుగా అర్థం చేసుకోవడమే లోకుల పని. దయచేసి యిక ముందెప్పుడూ 'దాహం' అని యింకేదో అని రావనే అనుకుంటాను. రేపు కలుద్దాం. గుడ్‌నైట్" అంటూ తలుపు వేసేసింది శ్రవంతి.

రాజేష్‌కి చెంపఛెళ్లుమన్లేదు — గుండెలోనే ఏదో గుచ్చుకున్నట్టయ్యింది.

●


## అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహణాను సారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/- 24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 151/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా:

**PARAS ASHRAM (M-93)**
**P.O. MAIRA BARITH (GAYA)**